పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# విత్తువాడు మరియు విత్తనములు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


ఒక దినాన్న యేసు సరస్సు
తీరమున బోధించుచుండగా
అనేక మంది ప్రజలు
ఆయన మాటలు
ఆలకించుటకు వచ్చారు.
అప్పుడు యేసు
ఏంచేశాడు?

అందరికి కనబడునట్లుగా
ఆయన ఒక పడవలో ఎక్కి
వారికి బోధించాడు.



వారికి అర్ధమగునట్లుగా యేసు ఉపమానములు మరియు కథల ద్వారా వారికి దేవుని విషయములను బోధించాడు.



"పొలములో విత్తనములు విత్తువాని" గూర్చిన ఉపమానమును వారికి అర్థమయ్యేలా ఒక కథలాగా బోధించాడు.



వారు విత్తనములు విత్తువారిని అనేక సార్లు చూసియున్నారు కనుక ఆ విషయం వారికి సులభంగా అర్ధమయ్యింది.




కొన్ని విత్తనములు
త్రోవప్రక్కన పడ్డాయి.
పక్షులు వచ్చి వాటిని
తినివేసాయి.


కొన్ని విత్తనములు రాతినేలను
పడ్డాయి, అవి వెంటనే
మొలిచాయి గాని సూర్యుడు
ఉదయించినపుడు అవి
మాడి వేరులేనందున
ఎండిపోయాయి.

కొన్ని విత్తనములు
ముండ్లపొదలలో పడ్డాయి,
ముండ్లపొదలు ఎదిగి
వాటిని అణచివేసాయి
కనుక అవి ఫలింపలేదు.



మరికొన్ని విత్తనములు మంచి
నేలను పడి విస్తారముగా
ఫలించాయి. దానిని
చూచిన ఆ రైతు
చాలా సంతోషించి
ఉంటాడు.



యేసు ఈ ఉపమానమును పూర్తిచేసిన తరువాత శిష్యులు ఆయన వద్దకువచ్చి, "నీవు ఉపమానరీతిగా ఎందుకు మాటలాడుచున్నావు?" అని




దేవునిని నిజముగా ప్రేమించువారికి ఆయనను
అర్ధముచేసుకొనుటకు ఉపమానములు
సహాయపడతాయని యేసు
చెప్పాడు.

దేవునిని ప్రేమించని వారు ఉపమానములను అర్ధము చేసుకోలేరు అని కూడా చెప్పాడు.




యేసు ఉపమాన భావమును తెలిపాడు. విత్తనము దేవుని వాక్యము.
త్రోవప్రక్కన పడ్డ విత్తనములేవనగా
వాక్యమును విని గ్రహించనివారు.


సాతాను వారి
హృదయములోనుండి వాక్యమును
యెత్తికొనిపోతాడు.

రాతినేలను పడ్డ విత్తనములేవనగా దేవుని
వాక్యమును విని వెంటనే దానిని అంగీకరించువారు,
అయితే వేరులేనందుచేత
శ్రమలు కలుగునపుడు వారు
అభ్యంతరపడతారు.



సంతోషంతో యేసును అంగీకరించి ఆయనను వెంబడించిన వీరే, దేవునికి దూరమై ఆయనకు విధేయత చూపరు.



దేవుని వెంబడించుటలో వెల చెల్లించుటకు వారు ఇష్టపడరు. వారు దేవునికంటే తమ స్నేహితులను సంతోషపరచుటకు ప్రయత్నిస్తారు. ఎంత విచారకరం!



ముండ్లపాదలలో
పడ్డ విత్తనములేవనగా
వారు దేవుని వాక్యమును
అంగీకరిస్తారు గాని,
ధనవ్యామోహముచేత
వారు దేవునికి
దూరమైపోతారు.
వారి జీవితాలలో
దేవునికి చోటులేదు.



మంచి నేలను పడిన విత్తనములేవనగా మంచి మనస్సుతో వాక్యమును విని గ్రహించువారు. వారి జీవితములు మార్పుచెందుతాయి. వారు దేవునిని ఘనపరచి ఆయనను మాత్రమే సేవిస్తారు.



అనేకమంది ప్రజలు ఆయనను వెంబడించి దేవునిని సంతోషపరచుటకు సిద్ధపడ్డారు. దేవుని అర్ధము చేసుకొని ఆయనకు విధేయత చూపుటకు యేసు చెప్పిన ఉపమానములు సహాయపడ్డాయి.



# విత్తువాడు మరియు విత్తనములు

ఈ కథను మనము బైబిలులో

మత్తయి 13వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16